## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA






Telangana | సంపుటి: 1, సంచిక: 167 | volume: :1, Issue: 167 | బుధవారం 14 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## దేశ నిర్మాణంలో యువశక్తే ముందువరుసలో ఉంది



**న్యూఢిల్లీ:** వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2026 కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. వినూత్న ఆలోచనలు, అపార శక్తి, స్పష్టమైన లక్ష్యంతో కూడిన యువశక్తి దేశ నిర్మాణంలో ముందువరుసలో నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. యువత ఆలోచనలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువ నాయకుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రధాని యువ నాయకులతో ప్రత్యక్షంగా సంభాషించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన యువ ప్రతినిధులు తమ ఆలోచనలు, అనుభవాలను ప్రధానికి వివరించారు. ప్రజాసేవ, సాంకేతికత, సామాజిక మార్పు వంటి అంశాలపై యువత చూపుతున్న ఆసక్తిని ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ, సేవకు సంస్కారం తోడైతే అది కేవలం విధి కాకుండా జీవంత సంప్రదాయంగా మారుతుందని అన్నారు. భారతీయ విలువలు, సంస్కారాలతో కూడిన సేవాభావమే దేశాన్ని ముందుకు నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2026 యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదికగా నిలిచిందని, దేశ అభివృద్ధిలో యువతను భాగస్వాములుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఉస్మానియా మెడికల్ కాలేజీలో 1257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాలు




**హైదరాబాద్:** ఉస్మానియా మెడికల్ కాలేజీలో నూతనంగా ఎంపికైన 1257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని అభ్యర్థులను అభినందించారు. రాష్ట్ర వైద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇది కీలక ముందడుగుగా మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్ సేవలు వేగంగా, నాణ్యంగా అందించాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున ఈ నియామకాలు చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వైద్య నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవల వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. బాధ్యతాయుతంగా పని చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించినట్లు మంత్రి స్పష్టం చేశారు. అర్హత, ప్రతిభ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులు ప్రభుత్వ వైద్య సేవల ప్రమాణాలను మరింత పెంచాలని కోరారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు మానవ వనరుల బలోపేతానికి ప్రభుత్వం సమాంతరంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్, వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు.

## స్వదేశీ ఆయుధాలు సిద్ధం



**బెంగళూరు:** దేశీయ రక్షణ తయారీ రంగంలో కీలక మలుపు చోటుచేసుకుంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎస్ ఎస్ ఎస్ డిఫెన్స్ సంస్థ పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన తుపాకులను రాష్ట్ర పోలీసు దళాలు, ఉగ్రవాద నిరోధక ప్రత్యేక బృందాలకు సరఫరా చేయడానికి సిద్ధమైంది. ఇవి కేవలం భాగాల అసెంబ్లీ కాదు, శాతం శాతం భారతీయ మేధోసంపత్తితో రూపుదిద్దుకున్న ఆయుధాలుగా సంస్థ స్పష్టం చేసింది. రెండువేల ఇరవై ఆరు నుంచి అమల్లోకి వచ్చే విధంగా తొలి దశలో పోలీసు బలగాలు, ఉగ్రవాద నిరోధక బృందాలకు పీ--డెబ్బై రెండు అనే ఆధునిక తుపాకులను అందించనున్నారు. ఇది సైనికుడి ప్రధాన ఆయుధాన్ని పూర్తిగా కొత్తగా పునఃరూపకల్పన చేసిన నమూనా అని అధికారులు తెలిపారు. బరువు సమతుల్యత లోపాలను పరిష్కరించడం, అవసరానికి అనుగుణంగా మార్పులు చేసుకునే సౌలభ్యం, మూడు వందల మీటర్లకు మించి స్థిరమైన లక్ష్యసాధన సాధించే ఆధునిక బారెల్ సాంకేతికత ఇందులో ప్రధాన లక్షణాలుగా ఉన్నాయి. ఈ పరిణామంతో ఆయుధాల దిగుమతులపై ఆధారపడే పరిస్థితికి ముగింపు పలికినట్లేనని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భద్రతను దిగుమతి చేసుకునే దశ నుంచి, శక్తిని దేశంలోనే తయారు చేసుకునే దశకు భారత్ అడుగుపెడుతోందని, రెండువేల ఇరవై ఆరు సంవత్సరం ఈ మార్పుకు ప్రతీకగా నిలవనుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరకు రికార్డు స్థాయి ఏర్పాట్లు




**హైదరాబాద్:** మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అపూర్వమైన ఏర్పాట్లు చేస్తోందని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క వెల్లడించారు. డా. బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష అనంతరం వారు ఈ వివరాలు తెలిపారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే ఈ మహాజాతరకు దాదాపు 3 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ మహాజాతరకు రూ. 251 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో ఏర్పాట్ల కోసం రూ. 150 కోట్లు, గద్దెల పునరుద్ధరణకు రూ. 101 కోట్లు కేటాయించారు. ఇది మేడారం జాతర చరిత్రలోనే అత్యధిక నిధుల కేటాయింపుగా అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర మాట్లాడుతూ, రోజుకు గరిష్టంగా 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేడారం మహాజాతర అధికారిక లోగో, ప్రత్యేక యాప్, ప్రచార వీడియోలను విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి, ఆదివాసీ సంప్రదాయాల ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలతో, అపూర్వ స్థాయిలో జాతరను నిర్వహించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని వారు తెలిపారు.

## నారాయణపేట సీసీఎస్ కేసుల దర్యాప్తుకు సిట్ ఏర్పాటు




**హైదరాబాద్:** నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్, హైదరాబాద్‌లోని సీసీఎస్‌లో నమోదైన పలు సున్నితమైన కేసుల దర్యాప్తు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. మహిళా ఐఏఎస్ అధికారిణిని కించపరిచిన ఘటనతో పాటు, నారాయణపేట మద్దూర్‌లో నమోదైన కేసులను ఈ సిట్ విచారించనుంది. ఈ మేరకు డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సిట్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పర్యవేక్షించనున్నారు. సీఎం ఫోటోలను మార్ఫింగ్ చేసిన కేసు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేసిన ఘటనలో నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తెలంగాణ పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌లో కావలి వెంకటేష్ అనే వ్యక్తిపై కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఫిర్యాదు మేరకు ఈ నెల 11న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారాన్ని కూడా సిట్ దర్యాప్తు చేయనుంది. మహిళా ఐఏఎస్ అధికారిణి అవమానంపై సీసీఎస్ కేసు ఇటీవల మహిళా ఐఏఎస్ అధికారిణిని కించపరిచే విధంగా వార్తలు ప్రసారం చేసిన వ్యవహారంలో ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేష్ రంజన్ ఫిర్యాదు మేరకు సీసీఎస్‌లో కేసు నమోదైంది. రెండు తెలుగు న్యూస్ ఛానెల్స్‌తో పాటు ఏడు యూట్యూబ్ ఛానెళ్లపై బీఎన్ఎస్ 75, 78, 79, 351(1), 352(2) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. భావప్రకటన స్వేచ్ఛ సమాజానికి ప్రాణవాయువులాంటిదైనా, రాజ్యాంగం పరిమితిలేని స్వేచ్ఛను హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. దుర్వినియోగం జరిగితే నియంత్రణ తప్పదని హెచ్చరిస్తూ, స్వీయ నియంత్రణ అత్యవసరమని సూచించాంఈ పరిణామాలతో తెలంగాణలో సిట్ దర్యాప్తులు మరోసారి రాజకీయ, మీడియా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## జీహెచ్ఎంసీ పరిధిలో మెగా వ్యర్థాల శుభ్రతా డ్రైవ్




**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన మెగా ఈ-వ్యర్థాల శుభ్రతా డ్రైవ్ రెండో రోజుకూడా విజయవంతంగా కొనసాగుతోంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక వాహనాలు, ఈ-వ్యర్థాల సేకరణ కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల నుంచి పాత ఎలక్ట్రానిక్ వస్తువులు, వినియోగానికి పనికిరాని పరికరాలను సేకరిస్తున్నారు. డ్రైవ్ తొలి రోజే ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అధికారులు తెలిపారు. ఒక్క రోజులోనే 47 మెట్రిక్ టన్నుల ఈ-వ్యర్థాలను సేకరించడం ఈ కార్యక్రమానికి ప్రజల మద్దతు ఎంత బలంగా ఉందో సూచిస్తోందన్నారు. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, టీవీలు, బ్యాటరీలు వంటి ఈ--వ్యర్థాలను సురక్షితంగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ--వ్యర్థాలను ఇళ్లలో, వీధుల్లో పడేయకుండా అధికారికంగా సేకరణకు అందించాలని జీహెచ్ఎంసీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. శుభ్రమైన, పచ్చని హైదరాబాద్ లక్ష్యంగా ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు రావాలని, ఈ డ్రైవ్‌కు సహకరించాలని అధికారులు కోరారు.

## గ్రామాలలో ప్రజాబాట పట్టిన విద్యుత్ అధికారులు...



**చిన్న శంకరంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి )** గ్రామాలలో విద్యుత్ సమస్యలు తీర్చేందుకే ప్రజాబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారంలో మూడు రోజులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తామని, దక్షిణ తెలంగాణ విద్యుత్ శాఖ రూరల్ జోనల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు, చిన్న శంకరంపేట మండలం జంగా రాయి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలో విద్యుత్ సమస్యలపై గ్రామస్తులతో మాట్లాడి తెలుసుకున్నారు ప్రభుత్వం పంపిణీ చేసిన నూతన సంవత్సర మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్ కార్డులను రైతులకు, 200 యూనిట్లు ఉచితంగా పొందుతున్న లబ్ధిదారులకు అందజేశారు, అనంతరం లబ్ధిదారులకు గృహజ్యోతి బాండ్లను అందజేశారు, ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన విద్యుత్ శాఖ అధికారులను స్థానిక సర్పంచ్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి శాలువాలతో సన్మానించారు, సందర్భంగా స్థానిక సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా గ్రామాలలో 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడం జరుగుతుందని లబ్ధిదారులకు గృహ జ్యోతి బాండ్లను అందించడం జరిగిందని గ్రామంలో ఉన్న పలు విద్యుత్ సమస్యలను ఆయన అధికారుల వివరించారు, గ్రామాన్ని రాష్ట్ర స్థాయిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేరుస్తానని ఆయన తెలిపారు, చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజాబట్ట కార్యక్రమంలో భాగంగా పర్యటించి విద్యుత్ సంస్థ తెలుసుకోవడం జరిగిందని పాత విద్యుత్ స్తంభాలాట తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం కోసం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తామని వైర్లు వేలాడుతున్న మరి మనిషికి తగిలేట్టు ఉన్నటువంటి సరి చేయడం జరుగుతుందని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తో పాటు మెదక్ జిల్లా ఎస్ ఇ నారాయణ నాయక్, ఏడి మోహన్ బాబు, డి ఈ రామేశ్వర స్వామి, ఏఈ దినాకర్ బాబు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, స్థానిక సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ గడ్డం నెల్లూరు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి సెల్ మండల ఉపాధ్యక్షులుగా కందరి చిన్న బాబు...



**నార్సింగి జనవరి 13 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ ఆధ్వర్యంలో మండల ఎస్సీ సెల్ కమిటీ వేశారు ఉపాధ్యక్షులుగా కందరి చిన్నబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నియామక పత్రాన్ని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిన్న బాబు మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి ఉపాధ్యక్షులు ఎన్నుకున్నందుకు ఉపాధ్యక్షుడు బాబు కృతజ్ఞతలు తెలిపారు, పార్టీ ఏ పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు సహకారంతో అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ఫ్ జిల్లా అధ్యక్షులు జంగార్ల గోవర్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవీందర్, నార్సింగి ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి, నాయకులు సుధాకర్, శ్రీరామ్ భరత్, చిన్న కృష్ణగౌడ్, మోతిలాల్, జహీర్, ఆటో జానీ, బాబాగౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడపకూడదు....




**–తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్...**

**చిన్న శంకరంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి)** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఎస్సై నారాయణగౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ హాజరై రోడ్డు ప్రమాదాల నివారణకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో కంటే రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది చనిపోవడం జరుగుతుందని సంవత్సరం మొత్తం 1,70,000 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగిందని ఆయన తెలిపారు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే సమయంలో సీట్ బెల్ట్ కూడా ధరించి వాహనాలను నడపాలని ఆయన తెలిపారు, మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని మైనర్ బాలురకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై వారి తల్లిదండ్రుపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు.

## బెజ్జంకి మండల వ్యాప్తంగా చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు




**–బెజ్జంకి ఎస్సై సౌజన్య...**

**బెజ్జంకి జనవరి 13(మన వార్త ప్రతినిధి)** మనుషులకు, పక్షులకు ప్రాణసంకటంగా మారిన నిషేధిత చైనా మాంజాను విక్రయించినా లేదా వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల ఎస్సై బోయిని సౌజన్య అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడానికి వాడే నైలాన్ మరియు చైనా మాంజా వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మండల వ్యాప్తంగా దుకాణాల్లో చైనా మాంజా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని,ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రమాదకరమైన చైనా మాంజా వాడకుండా పర్యవేక్షించాలని, కేవలం సంప్రదాయ దారాలను మాత్రమే వాడి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని బెజ్జంకి ఎస్సై సౌజన్య, బెజ్జంకి పోలీసులు సూచించారు.

## దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామాల్లో 2కోట్ల 23 లక్షలతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన...



**సిద్దిపేట జిల్లా, జనవరి 13, మన వార్త ప్రతినిధి**దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామాల్లో 2కోట్ల 23 లక్షలతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఏం ఎల్ ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ కే. లింగమూర్తి, ఆర్డీఓ సదానందం ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మీరుదొడ్డి మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఆకస్మికంగా సందర్శించారు



**సిద్దిపేట జిల్లా, జనవరి 13, మన వార్త ప్రతినిధి** మీరుదొడ్డి మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. తహసిల్దార్ అత్యవసర పనికై ఆర్డీఓ కార్యాలయం కి వెళ్ళారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. కార్యాలయ సిబ్బంది సమయ వేళలు పాటించాలని ఆదేశించారు. భూ భారతి పెండింగ్ అప్లికేషన్స్ డిస్పోజల్ ప్రక్రియ ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు.

## దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**– జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా జనవరి 13, మన వార్త ప్రతినిధి**దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డిప్యూటెషన్ లో వెళ్ళినట్లు సిబ్బంది తెలపగా వెంటనే డిప్యూటెషన్ రద్దు చేసి రేపు పి ఎచ్ సి వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. లీవ్ లెటర్ లు చెక్ చేస్తూ మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే పై అధికారి అనుమతి లేనిదే సెలవు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిహెచ్ సి కి వచ్చిన రోగులకు ఓపికగా మెరుగని వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.

## డ్రైవర్ లకు వైద్య పరీక్షలు నిర్వహించిన మహీంద్రా



**జహీరాబాద్, జనవరి 13 (మన వార్త):** మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఫామ్ జహీరాబాద్ డివిజన్ పరిశ్రమ ఆధ్వర్యంలో వాహన చోదకు (డ్రైవర్) ల కొరకు వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఫామ్ డివిజన్ జహీరాబాద్ కు అవసరమైన వాహన బిగింపు పరికరాలను సరఫరా చేసే వాహన చోదకు (డ్రైవర్) లకు కంటి, చెవి, బిపి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం డయాబెటిస్ స్క్రీనింగ్లను అందిస్తూ, వివిధ రాష్ట్రాల నుండి తమ పరిశ్రమకు అవసరమైన పరికరాలను సరఫరా చేసే డ్రైవర్ ల సంక్షేమమే ధ్యేయంగా ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు శిబిరం నిర్వాహకులు తెలిపారు. డ్రైవర్ల శ్రేయస్సును గుర్తిస్తూ, రహదారి భద్రతను ప్రోత్సహించడమే తమ ప్రయత్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ వెట్సా సీతారామయ్య, ప్రొడక్షన్ హెడ్ గణేష్ కల్బైత్, అడ్మిన్ హెడ్ శ్రీకాంత్ మొగులల్, అడ్మిన్, సిఎస్ఆర్ హెడ్ సునీల్ కుమార్, జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీరుదొడ్డి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ..



**–జిల్లా కలెక్టర్ కే.హైమావతి...**

**సిద్దిపేట జిల్లా,జనవరి 13, మన వార్త ప్రతినిధి** మీరుదొడ్డి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. పిఎచ్ సి వచ్చిన పలు రోగులకు మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్యం ఎలా ఉందని అడగ్గా బాగానే ఉందని మంచిగా చూస్తున్నారని కలెక్టర్ కి తెలిపారు. వృద్ధులు బలవర్ధకమైన ఆహారం రాగి జావా, మిల్లెట్స్ తీసుకోవాలని తెలిపారు. యునాని వైద్య సేవల గూర్చి ఆరా తియ్యగా వృద్ధులకు యునాని వైద్యం వైపు మళ్లించాలని యునాని సెలవులను విస్తృతంగా ప్రచారం చెయ్యాలని యునానీ, డాక్టర్ ను ఆదేశించారు. ఈ మధ్యకాలం లో చిన్న పిల్లలకు పలు వ్యాధుల బారిన పడితే వ్యాయామం యోగా క్రమం తప్పకుండా ధ్యానం, ప్రాణాయామం నేర్పించాలని యోగ ఉపాధ్యాయులకు తెలిపారు.మీరుదొడ్డి మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. తహసిల్దార్ అత్యవసర పనికై ఆర్డీఓ కార్యాలయం కి వెళ్ళారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. కార్యాలయ సిబ్బంది సమయ వేళలు పాటించాలని ఆదేశించారు. భూ భారతి పెండింగ్ అప్లికేషన్స్ డిస్పోజల్ ప్రక్రియ ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు.

## యాసంగి సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందిలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసాము



**–జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, జనవరి13, మన వార్త ప్రతినిధి** యాసంగి సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందిలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు తెలిపారు.మీరుదొడ్డి మండల కేంద్రంలోని ఎస్ హకా సర్వీస్ సెంటర్ -2 లో యూరియా పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రైతులతో మాట్లాడారు. ఎలాంటి కొరత ఇబ్బందులు లేవని యూరియా వెంటనే ఇస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా లోని అన్ని ప్రాంతాల్లో రైతులకు యాసంగి సీజన్ లో ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా పగడ్బందిగా ప్రణాళిక ప్రకారం అన్ని సెంటర్ లలో యూరియా బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నాం. మీ ప్రాంతాల్లోని వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని మీ యొక్క పాసు బుక్ తీసుకుని వచ్చి యూరియా కార్డులను తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఒక ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చెయ్యాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. కౌలు రైతులు సైతం అధైర్య పడవద్దని రైతులు చేస్తున వ్యవసాయ క్షేత్ర పట్టేదర్ పాస్ బుక్ లేదా జిరాక్స్ తీసుకువస్తే యూరియా అందిస్తామని తెలిపారు.

## అవినీతి అక్రమాలకు పాల్పడ్డ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి...

**రామాయంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి)** రామయంపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సుమారు రెండున్నర కోట్ల అవినీతికి పాల్పడ్డాడని, విచారణ చేపట్టి అతనిపై చర్యలు తీసుకోవాలని రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ డిమాండ్ చేశారు, రామయంపేట లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ దేవేందర్ రెండు కోట్లకు పైగా అవినీతిని పాల్పడ్డారని వెంటనే విచారణ చేసి ఆయనపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆరోపించారు, మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి జిల్లా అధికారుల సహకారం స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఉండవచ్చని ఆయన అనుమాన వ్యక్తం చేశారు, బ్లీచింగ్ పౌడర్, చెత్తబుట్టల కొనుగోలు, మొక్కలకొనుగోలు, రోజువారి వాహనాల డీజిల్, వాహనాల కొనుగోలు, లో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు, గతంలో ఉన్న చెత్తబుట్టలతో పాటు 12600 చేతబుట్టలు కొనుగోలు చేశారని తప్పుడు పత్రాలు చూపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు, ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో, బంద్, కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ పీఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, అహ్మద్, రమేష్, కృష్ణాగౌడ్, హస్నోద్దీన్,తదితరులు పాల్గొన్నారు,



## సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్...



**చిన్న శంకరంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి )** చిన్నశంకరంపేట చందంపేట గ్రామంలో సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ వెనక మరియు మూడో వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ. మన చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంటే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, ప్రజలందరూ పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ చందంపేట గ్రామం భాగం కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి పద్మ, వార్డు మెంబర్లు భూపాల్,రామకృష్ణ, స్వామి, గౌతమి, లావణ్య,ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## లక్ష్మీపూర్ గ్రామంలో సాంప్రదాయ సంస్కృతి, ఐక్యతకు ముగ్గుల పోటీలు



**బెజ్జంకి,జనవరి 13(మన వార్తప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో లక్ష్మీపూర్ గ్రామంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెజ్జంకి ఎస్సై సౌజన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులందరికీ ముందస్తుగా బోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపి, మన సాంప్రదాయాలు హైందవ ధర్మం మర్చిపోవదని నూతన వేడుకలను సంతోషంగా ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం ప్రాంగణంలో వేసిన ముగ్గులను పరిశీలించి గెలుపొందిన విజేతలకు బెజ్జంకి ఎస్సై సౌజన్య, గ్రామ కార్యదర్శి చిలుక అనుష, వడ్లూరు కార్యదర్శి పద్మ బహుమతులు ప్రధానం చేశారు. గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత మాట్లాడుతూ మహిళ, యువతుల ప్రతిభ ప్రోత్సహించేందుకు సంస్కృతిని నిలుపుకోవడానికి గ్రామంలో ఈ యొక్క ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని ప్రతి మహిళ చాలా చక్కగా ముగ్గులు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంగాధర హరీష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రభుత్వ సారె



**మల్యాల, జనవరి 13 (మన వార్త ప్రతినిధి)**మల్యాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలకు మంగళవారం సర్పంచ్ బొట్ల జయ, ఉపసర్పంచ్ వినయ్ తో పాటు, వార్డుసభ్యులు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గతంలో ప్రారంభించినప్పటికీ ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ నిలిచిపోయింది. దీంతో చీరలు అందని మహిళలకు తాజాగా మరోమారు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా, తెల్లరేషన్ కార్డు ఉండి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను అందజేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీకాంత్, బొట్ల ప్రసాద్, వార్డుసభ్యులు శనిగరపు తిరుపతి, జవ్వాజి శ్రీనివాస్, గాండ్ల జ్యోతివేణు, ఇట్టే వెంకటరమణ, మల్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కరుణ అందరిపై ఉండాలి: గోలి సంతోష్

**-శ్రీ వెంకటేశ్వర స్వామి మాలధారణ స్వాములకు, మాతలకు ఆతిథ్యం...**

**గజ్వేల్ జనవరి 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మమత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మాల ధారణ స్వాములకు, మరియు మాతలకు ఆతిథ్యం అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, వ్యాపారంలో రాణిస్తూ దైవ కార్యక్రమాలలో సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గోలి సంతోష్ ను అభినందించి, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు, అనంతరం గోలి సంతోష్ మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవ అని నా వంతు సమాజానికి సేవ చేస్తూ దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని అందులో భాగంగా, ధనుర్మాసం ముగింపు సందర్భంగా, శ్రీ వెంకటేశ్వర మాల ధారణ స్వాములకు మాటలకు చిరు ఆతిథ్యం అందజేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కొండూరి రాజేష్




**కొడిమ్యాల:జనవరి 13 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల-మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుగా కొడిమ్యాల పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువనాయకులు కొండూరి రాజేష్ నియమించబడ్డారు, కాంగ్రెస్ పార్టీకి గత కొన్ని సంవత్సరాలుగా కష్టపడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న రాజేష్ కు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారు ఇట్టి అవకాశం కల్పించడం పట్ల మండల కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే గారి నిర్ణయం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కొండూరి రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైస్ చైర్మన్ అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే సత్యం కి కృతజ్ఞతలు తెలియజేశారు రాబోవు రోజుల్లో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## రుద్రారంలో రోడ్డు భద్రత మాసోత్సవం నిర్వహించిన ఎస్సై...




**చిన్న శంకరంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో స్థానిక సర్పంచ్ సంతోషా నవీన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సైనారాయణ గౌడ్ హాజరై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పలు సూచనలు సలహాలు అందజేశారు మోటార్ వాహనదారులు వాహనాలు నడప సంఘంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ద్విచక్ర వాహన దారుణాలు హెల్మెట్ తప్పకుండా ధరించాలని ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్టు ధరించాలని ఆయన అన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వకూడదని ఆయన తెలిపారు, ఒకవేళ మైనర్ వాళ్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులు మరియు తల్లిదండ్రులకు చట్టపరమైన శిక్షలు పడే అవకాశం ఉందని ఆయన అన్నారు ఎక్కడైనా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడిపి సురక్షితంగా ఇంటికి చేరాలని మీ కుటుంబ బాధ్యత మీపై ఉందని గుర్తుంచుకోవాలని అన్నారు అనుకోని ప్రమాదాలు జరిగితే కుటుంబం తీవ్ర ఇబ్బందుల గురవుతుందని అందుకే రహదారి భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణించాలని ఆయన అన్నారు, రోడ్డు భద్రతపై గ్రామంలో అవగాహన కల్పించినందుకు ఎస్సై నారాయణ గౌడ్ స్థానిక సర్పంచ్ నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## కట్టా గాంధీ పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు




**మధిర, జనవరి13(మనవార్త):**బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన అహర్నిశం పోరాడిన సిపియం యోధుడు, మధిర మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కట్టా గాంధీ. ఈరోజు వారి స్వగ్రామం పోచారం లో కన్నుమూశారు. కట్టా గాంధీ పార్థివదేహానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బండి పద్మ, మడిపల్లి గోపాలరావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, మెరుగు సత్యనారాయణ, ఎం సుబ్బారావు, మాది నేనే రమేష్, బొంతు రాంబాబు, తాతా భాస్కరరావు, సేలం నరసింహారావు పడకంటి మురళి మందా సైదులు పాపినేని రామనర్సయ్య మండవ ఫణేంద్ర కుమారి మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు నాయుడు శ్రీరాములు కుక్క మోహన్ రావు అంగడాల అమరయ్య షేక్ వద్దండి సాహెబ్ గౌరరాజు ధనలక్ష్మి బాజినేని వెంకట నరసయ్య అంకె నాగ శీను సిపిఎం పార్టీ రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. కట్టా గాంధీ కుమారులు లాయర్ పూర్ణచంద్రరావు, రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం బాధ్యులు కట్టా సుధీర్, చందు లను పరామర్శించి, సానుభూతి తెలిపారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి...



**పెబ్బేరు.జనవరి13(మన వార్త ప్రతినిధి)** రోడ్డుపై వెళ్లే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెబ్బేరు ఏఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అర్రివ్ ఎలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా, జనవరి 13 నుండి 24 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా,పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మడం,పాతపల్లి,యాపర్ల,సూగురు,రంగాపురం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులుపాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. ఏఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం,అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం,ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, అనుమతించిన వేగం పరిమితిని మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాసులు రంగాపురం గ్రామ యువకులతో రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నందీశ్వర్. వార్డు సభ్యులు. హెడ్ కానిస్టేబుల్ నరసింహ,గ్రామ పోలీస్ అధికారి ప్రదీప్ కుమార్, కరుణాకర్ గౌడ్,మరియు క్రీడాకారులు గ్రామ పెద్దలు. యువకులు. తదితరులు పాల్గొన్నారు


## సిద్దిపేట జిల్లాలో ఘనంగా జరగనున్న ప్రతాపరుద్రా సింగరాయ జాతర




**బెజ్జంకి,జనవరి 13(మన వార్త ప్రతినిధి)**తెలంగాణ సంస్కృతిలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. పచ్చని ప్రకృతి, గలగల పారే వాగులు,పక్షుల రాగాలు,ఎత్తైన గుట్టల మధ్య ఆధ్యాత్మికమైన, అరుదైనటువంటి పుణ్య క్షేత్రమే సింగరాయ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం. ఈ యొక్క లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కూరెల్ల, తంగళ్ళపల్లి,బస్వాపూర్ గ్రామాల సరిహద్దుల్లో ఆదివారం జనవరి 11వ తేదీన జరిగే ఈ జాతర భక్తుల పాడిన కొంగుబంగారంగా విరజిల్లుతోందని అక్కడి ప్రజల అనూన్యమైన నమ్మకం. "సింగరాయ జాతర ప్రత్యేకత" తూర్పు నుండి పడమరకు ప్రవహించే మోయతుమ్మెద వాగు ఆకర్షణగా నిలుస్తోందని, పుష్య బహుళ అమావాస్యనాడు వేకువజామునే నాలుగు గంటలకు వెళ్లి వేలాది మంది భక్తులు ఈ యొక్క వాగులో ఉన్న స్థానాలు ఆచరిస్తారు. ఈ యొక్క నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు తొలిగిపోతాయని భక్తుల నమ్మకం. ''సింగరాయ జాతరలో చెలిమ నీటిలో ఔషధ గుణాలు"కూరెళ్ళ,తంగళ్ళపల్లి, బస్సాపూర్ గ్రామాలను అనుకోని మోయతుమ్మెద వాగు తూర్పు నుండి పడమటకు దట్టమైన వనమూలికల చెట్ల మధ్య నుండి ప్రవహిస్తుంది. దీంతో ఆ నీటిలో ఔషధ గుణాలు ఉంటాయనేది భక్తుల నమ్మకం. దీంతో వాగులో స్నానం చేసిన తర్వాత భక్తులు నరసింహస్వామి దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటారు.



మోయ తుమ్మల వాగు చెలిమ నీటితో చేసిన వంటలు రుచిగా ఉండ ఉండటమే కాకుండా దివ్య ఔషధంలా పనిచేస్తాయని భక్తుల నమ్మకం. వాగు చెలిమల( నీటి గుంటలు) నుండి తీసిన నీటితో వంకాయ, చిక్కుడు, తమాట, చింతపండు చారు సిద్ధం చేసుకుంటారు. సిద్ధం చేసుకున్న అనంతరం స్వామివారికి నైవేద్యంగా సమర్పించాక సహపంక్తి భోజనం చేస్తారు. "సుమారు వందల ఏళ్ల నుండి వస్తున్నా జాతర"ఈ యొక్క (సింగరాయ) లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం 13వ దశబ్దానికి చెందినదని చరిత్ర చెబుతోందనీ,కాకతీయ చక్రవర్తి ప్రజా పతాపరుద్రుడి కాలంలో ఈ యొక్క ప్రాంతంలో జలాశయాన్ని నిర్మించేందుకు"సింగరాయ" అనే ఇంజనీర్ అక్కడికి వచ్చారు. ఇక్కడి ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడైన ఆయన ఇక్కడే ఉండిపోయి గుహలో నరసింహస్వామిని ప్రతిష్టించినట్లు చరిత్ర చెబుతుందని, ఈ యొక్క స్వామి వారు కొండపై ఉన్న ఒక పెద్ద బండరాయి కింద సహజసిద్ధమైన గుహలో కొలువై ఉన్నారని, భక్తులు మోకాళ్లపై ప్రాకుతో వెళ్లి స్వామిని దర్శించుకోవాల్సిన ఉంటుందని, క్షేత్రానికి ఉన్న ప్రత్యేకత ఆయన పేరు మీదగానే సింగరాయ జాతర ప్రసిద్ధి చెందిందని, రాష్ట్రంలోని ఇతర జాతర పోలిస్తే సింగరాయ జాతర ఎంతో భిన్నమైనదని ఇక్కడ మద్యం, మాంసం పూర్తిగా నిషిద్ధం. ఇక్కడికి వచ్చిన భక్తులు కేవలం సాత్విక ఆహారాన్ని మాత్రమే భుజిస్తారూ, భక్తులు తమ వెంట తెచ్చుకున్న చిక్కుడు వంకాయ టమాటాలనూ, చారు అని ప్రత్యేక వంటకాలు తయారు చేసుకుంటారు. ఈ యొక్క మూయ తుమ్మల వాగు నీటిలో ఈ వంటలు చేయడం వల్ల ఎంతో రుచికరంగా, ఆరోగ్యకరంగా ఉంటాయని, భక్తుల నమ్మకం. ఈ యొక్క జాతరకు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు కూడా సింగరాయ జాతర సమయంలో తమ సొంత ఊరికి చేరుకొని స్వామివారిని దర్శించుకుంటారు. సింగరాయ జాతరను ఈసారి పూర్తిగా అన్ని శాఖల అధికారుల ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నట్లు కోహెడ తహసిల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు జాతర ఏర్పాట్లపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, జాతరని విజయవంతం అయ్యే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ యొక్క జాతరకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జాతరలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


గుహలో కొలువు దిరిన లక్ష్మినరసింహ స్వామి

## ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరితగతిన నిర్మించాలి....



**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**రామయంపేట జనవరి 13( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం రామాయంపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ గ్రేటర్ స్కూల్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..జిల్లాలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. సమగ్ర సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రజనీకుమారి ఇతర అధికారులు ఉన్నారు.

## కట్టా భౌతిక కాయానికి నివాళులర్పించిన లింగాల కమల్ రాజు



**మధిర, జనవరి13( మన వార్త):** కట్టా గాంధీ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మధిర బి ఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గపు ఇంచార్జి శ్రీ లింగాల కమల్ రాజు. అనంతరం సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని కమల్ రాజు మాట్లాడుతూ నిత్యం పేదల సమస్యల మీద , నిరంతరం పోరాటంచేసేవారిని, మధిర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ బాబు మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ చావా వేణుబాబు మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వైవి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కొరివి పల్లి లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మినీ క్రికెట్ టోర్నమెంట్....




**చిన్న శంకరంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం కోర్విపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మినీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ టోర్నమెంట్‌ను ముతిగల్ల రామ్ చంద్రమ్, మొక్కేరి బాలమల్లు, లస్మగల్ల యాదగిరి గార్ల స్పాన్సర్‌షిప్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ జనవరి 13 మరియు 14 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనుంది. గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, అలాగే గ్రామంలో ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించడం ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ క్రీడా వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో క్రీడా సంస్కృతి మరింత బలోపేతం అవుతుందని వారు అన్నారు.

## 6.6 కోట్లతో ఆర్ యు బి బ్రిడ్జి నెం.739 అదనపు వెంట్ పనులకు శంకుస్థాపన




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా,జనవరి 13 మన వార్త :** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో రైల్వే అడ్డంకుల నుంచి ప్రజలకు శాశ్వత విముక్తి కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక ముందడుగు పడింది. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో అల్వాల్ నుండి బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ మధ్య గల జనప్రియ అపార్ట్మెంట్స్ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్ నెం. 739కు అదనపు వెంట్ నిర్మాణ పనులకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి



లోక్‌సభ సభ్యులు ఈటల రాజేందర్ కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 6.6 కోట్ల వ్యయంతో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖకు చెందిన ఉన్నతాధికారులు బిజీ ఎం, సంతోష్ కుమార్ వర్మ, సిపిఆర్ఓ శ్రీధర్, డీజీమ్ (జనరల్) ఉదయ్ నాథ్, రైల్వే డిసిఎం అనిరుద్ పామర్ తదితరులు పాల్గొని పనుల వివరాలను పరిశీలించారు. రైల్వే చక్రబంధం నుంచి మల్కాజ్‌గిరికి విముక్తి ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రైల్వే చక్రబంధం నుంచి విముక్తి చేయాలనే సంకల్పంతో చేపట్టిన ఈ శంకుస్థాపన ఒక శుభపరిణామమని



అన్నారు. గతంలో రైల్వే ఆర్ యు బీ లు ఆర్‌ఓబిలు ఆర్ ఓ బిల విషయంలో ఎన్నో అవరోధాలు ఉన్నప్పటికీ, రైల్వే ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించి, అధికారులతో సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో



అవసరమైన ఎన్ ఓ సి లు సాధించడంతో పాటు టెండర్ ప్రక్రియను పూర్తి చేయించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్,మురుగేష్,బీఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంత్ రావు, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నెమురి శ్రీధర్ గౌడ్,మేకల రాము యాదవ్, లక్ష్మణ్ యాదవ్,మహేష్ చెలిమెల,మహమ్మద్ జావిద్,శోభన్ బాబు, శ్రీనివాసులు, వంశీ ముదిరాజ్, హేమంత్ పటేల్, జె.కే. సాయి కృష్ణ గౌడ్, శివ గౌడ్, సంపత్ యాదవ్,అలాగే శోభా రాణి, ఉష శ్రీ, సులోచన, హరిత, సరిత తదితరులు, మహిళలు, యువకులు, స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మచ్చ బొల్లారం మార్కెట్లో సీసీ కెమెరాల ప్రారంభం

**-నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం అల్వాల్ సీఐ ప్రశాంత్ కుమార్...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 13 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 191 డివిజన్ మచ్చ బొల్లారం



మార్కెట్ ప్రాంతంలో భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అల్వాల్ సీఐ ప్రశాంత్ కుమార్ డి ఐ వీరబాబు, ఎస్సై దేవేందర్,అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. నేరాలు జరగకుండా ముందస్తు చర్యలుగా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, ముఖ్యంగా మార్కెట్ ప్రాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉండే వేళ నేరాలను నియంత్రించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, నేరాలకు పాల్పడే వారి ఆచూకీ తెలుసుకోవడం సులభమవుతుందని, తద్వారా శాంతి భద్రతలు మరింత పటిష్టమవుతాయని సీఐ స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వ్యాపారుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు మార్కెట్ కమిటీ, దుకాణదారుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్చంట్ అసోసియేషన్ మచ్చ బొల్లారం అధ్యక్షుడు బోగ బాల్ రాజు మాట్లాడుతూ, మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని తెలిపారు. పోలీస్ శాఖ సూచనల మేరకు వ్యాపారులందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టామని అన్నారు. సామాజిక సేవా సంస్థల మద్దతు సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీస్ శాఖతో కలిసి ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని తెలిపారు. ప్రముఖుల హాజరు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ లీడర్ వెంకటేష్ గుప్తా,మర్చంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రాజేష్, నవీన్, మధుసూదన్ రెడ్డి,బిజెపి డివిజనల్ జనరల్ సెక్రెటరీ జే. మహేష్ రాజ్,శివ టెంట్ హౌస్ శ్రీనివాస్,రాజు,శంకర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్,తదితర ప్రముఖులు పాల్గొని సీసీ కెమెరాల ప్రారంభాన్ని అభినందించారు. మార్కెట్‌లో భద్రతపై నమ్మకం సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల మచ్చ బొల్లారం మార్కెట్‌లో వ్యాపారులు, కొనుగోలుదారుల్లో భద్రతపై నమ్మకం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి భద్రతా చర్యలు మరింత విస్తరించాలని వారు కోరారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ మోహన్ నాయక్...



**-అభినందించిన తండావాసులు....**

**చిన్న శంకరంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల పరిధిలోని కామారం తండా గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి పై నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలన్న తండావాసుల విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన సర్పంచ్ మోహన్ నాయక్ సంబంధిత త్రాగు నీటి విభాగం మిషన్ భగీరథ ఏఈ స్వప్న గారి పర్యవేక్షణలో తమ పంచాయతీ పాలకవర్గ సభ్యుల తో కలిసి మంగళవారం నాడు సమస్య పరిష్కారం కోసం అవసరమైన మేజర్ మరమతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు, ఈ సందర్భంగా తండావాసులు సర్పంచ్ మోహన్ నాయక్ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత ఉపసర్పంచ్ విజయ తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు

## జెర్సీ లు పంపిణి చేసిన ఉపసర్పంచ్



**చందుర్తి,జనవరి 13, మన వార్త.** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో కబడ్డీ పోటీలు మంగళవారం జరిగాయి. అనంతరం కిష్టంపేట ఉపసర్పంచ్ అంబిరీ మంజుల -మహేష్ క్రీడాకారులకు జెర్సీ లు పంపిణి చేసారు. ఈ సందర్బంగా మంజుల -మహేష్ మాట్లాడుతూ,యువత క్రీడల్లో మరింత శ్రద్ధ వహించేల ప్రోత్సాహించాలనే సదుద్దేశ్యంతో జెర్సీలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బొల్లారంలో ఆర్ యు బి విస్తరణ పనులకు భూమి పూజ

**-6.6 కోట్లతో రోడ్ అండర్ బ్రిడ్జ్ నెం.739 వద్ద అదనపు వెంట్...**

**-ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం : ఎంపీ ఈటల రాజేందర్...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 13 మన వార్త :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అల్వాల్ -- బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జ్ (ఆర్ యు బి) నెం.739 వద్ద అదనపు వెంట్ ఏర్పాటు పనులకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయనాథ్, డి.యం.సంతోష్ కుమార్, సీనియర్ డి.సి.యం. అనంత్ పామర్, సి.పి.ఆర్.ఓ. శ్రీధర్, కార్పొరేటర్లు విజయలక్ష్మి, కొంతం దీపిక నరేష్, చింతల విజయ శాంతి, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైల్వే అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




సమన్వయంతోనే అభివృద్ధి ఫలాలు ఈటల ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ,"వార్డు మెంబర్ నుంచి ఎంపీ వరకు ప్రతి ప్రజాప్రతినిధి ప్రజల ఓట్లతోనే గెలుస్తారు. అధికార ప్రతిపక్షం అన్న తేడా లేకుండా సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరతాయి" అని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లకు కేంద్రంగా ఉందని పేర్కొన్న ఆయన, ఇది ఒకవైపు అదృష్టం కాగా మరోవైపు ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతోందని తెలిపారు. ఈ సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించి, సంబంధిత మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించామని వివరించారు. 23 RUB ఆర్ యు బిలు, 23 ROB ఆర్ఓబి లు నిర్మించాల్సి ఉంది రైల్వే పనులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా లేకపోయినా, భూసేకరణ సమస్యలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు భరిస్తోందని ఈటల తెలిపారు. మల్కాజిగిరి పరిధిలో 23 రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్ యు బి లు), 23 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆర్ఓబిలు) నిర్మించాల్సి ఉందని చెప్పారు. 1993లో మంజూరైన కొన్ని బ్రిడ్జి పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ రైల్వే మౌలిక వసతులపై భారీ పెట్టుబడి రైల్వే శాఖ ప్రోఆక్టివ్‌గా పనిచేస్తోందని ప్రశంసించిన ఈటల,సికింద్రాబాద్ రైల్వే స్టేషన్,720 కోట్లు,కాచిగూడ రైల్వే స్టేషన్ 450 కోట్లు,నాంపల్లి రైల్వే స్టేషన్ 350 కోట్లు,చర్లపల్లి రైల్వే స్టేషన్ 450 కోట్లు వ్యయంతో ఆధునీకరణ, నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే రైల్వే స్టేషన్ల అభివృద్ధికి సుమారు 2,000 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అందుకే ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో స్థానం కోసమే నా ఆరాటం "పోస్టర్లపై ఫోటోల కోసం కాదూ ప్రజల గుండెల్లో స్థానం కోసం నా ఆరాటం. నాకు శత్రువులు లేరు. ప్రజల సంక్షేమమే నా ఎజెండా" అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయనాథ్, డి.యం. సంతోష్ కుమార్, సీనియర్ డి.సి.యం. అనంత్ పామర్, సి.పి.ఆర్.ఓ. శ్రీధర్ పాల్గొని పనుల వివరాలను వివరించారు.

# మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 13 (మన వార్త ప్రతినిధి):**రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉ ంటుందని, వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో పట్టుబడినట్లయితే లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. జనవరి 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు 10 వేల రూపాయలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్ కనజిగూడ శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**–జోనల్ కమిషనర్‌ను కలిసిన వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 13 మన వార్త :** వెంకటాపురం డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్ కనజిగూడ శ్మశాన వాటికల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ వెంకటాపురం



డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికలలో మౌలిక వసతుల లేమి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. శ్మశాన వాటికల అభివృద్ధికి సంబంధించిన పనులు చేపట్టేందుకు డిపార్ట్‌మెంట్ వారీగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోసిన్, వీరేష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉ ంచుకుని శ్మశాన వాటికల అభివృద్ధికి అవసరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలని వారు కోరారు. జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి నియమ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పునర్నిర్మాణ ప్రారంభోత్సవం విజయవంతం చెయ్యాలి



**ములుగు జిల్లా జనవరి 13 మన వార్త ప్రతినిధి** ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో ములుగు మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ మరియు ములుగు మండల ఇంచార్జి బొక్క సత్తిరెడ్డి విచ్చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్, రవి యాదవ్ మరియు సత్తిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18 మరియు 19 వ తారీకుల్లో మేడారం జాతర శాశ్వత పనుల పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న శు భ సందర్భముగా ముఖ్యమంత్రి కి ఘనంగా ఆహ్వానం పలకాలని, కార్యకర్తలందరూ ఐకమత్యంతో ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి భారీగా జనాల్ని తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంత్రి సీతక్క మేడారం జాతర ప్రపంచం నలుమూలల తెలిసేలా అభివృద్ధి చేస్తుందని, ఆ అభివృద్ధిని చూడడానికి రెండు కళ్ళు సరిపోవని అన్నారు. మేడారం అభివృద్ధి చేయడంలో సీతక్క విజయవంతం అయ్యారని, సీతాక్ ఖ్యాతి మరియు సమ్మక్క సారలమ్మ తల్లుల పోరాట పటిమ ఖండాంతరాలు దాటుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి మరియు సర్పంచ్ ముసినేపల్లి కుమార్ గౌడ్, ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, గుంటోజు పావని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## అరైవ్ ఆలివ్ణపై రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**ఎల్కతుర్తి జనవరి 13 మన వార్త ప్రతినిధి**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర డీజీపీ గౌరవంగా ప్రారంభించిన 'అరైవ్ ఆలివ్ణ (Arrive Alive) కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రతి ఒక్కరూ క్షేమంగా ప్రయాణించి తిరిగి ఇంటికి చేరాలనే ఉ ద్దేశంతో మహోన్నత లక్ష్యంతో వరంగల్ కమిషనరేట్‌లో ఉ ద్యమంగా ప్రారంభమైంది అని అన్నారు డీసీపీ ధార కవిత మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద వాహనదారులు, ఆటో డ్రైవర్లు, బాటసారులకు ఎల్కతుర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ డీసీపీ దార కవిత హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ దార కవిత మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వేగ పరిమితిని మించి ప్రయాణం చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాల ముప్పు అధికమవుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. 'అరైవ్ ఆలివ్ణ కార్యక్రమాన్ని ప్రజలంతా సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ ప్రయాణికులు ఆటో డ్రైవర్ల బాటసారులు తదితరులు పాల్గొన్నారు

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు పదివేల విరాళం అందజేసిన కొట్టాల శ్రీనివాస్



**గజ్వేల్ జనవరి 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామ యువకులు శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నారు ఈ సందర్భంగా మంగళవారం గజ్వేల్ లో కొట్టాల శ్రీనివాస్ ను సంప్రదించిన యువకులు శివాజీ విగ్రహ ఏర్పాటుకు నేను సైతం అంటూ యువతకు అండగా నిలిచి 10,000 రూపాయలు విరాళం అందజేసిన కొట్టాల శ్రీనివాస్ కు గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలి




**–డీఎస్పీ సైదా నాయక్...**

**జహీరాబాద్, జనవరి 13 (మన వార్త):** రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో ఉన్న మహీంద్రా అండ్ మహీంద్రా ఆటో పరిశ్రమ ప్రాంగణంలో జహీరాబాద్ పోలీస్ అధికారులు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే సమయంలో వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. కారు వాహన చోదకులు అయితే సిట్ బెల్ట్ పెట్టుకోవాలని, వాహనాలపై సీటు పరిమితికి మించి ప్రయాణించ కూడదని, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. మీరు ఇంటి నుండి బయటకు వెళ్లినప్పటి నుండి మా నాన్న, తమ్ముడు, అన్నయ్య క్షేమంగా ఇంటికి రావాలని కుటుంబ సభ్యులు ఆరాటపడుతుంటారని, కావున మీరు వాహనం నడిపే ముందు మీ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుని రోడ్డు భద్రత జాగ్రత్తలు తీసుకుని డ్రైవ్ చేయాలని డీఎస్పీ సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ కె వినయ్ కుమార్, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, పరిశ్రమ ప్లాంట్ ఏడి అనిల్, కార్మిక సంఘం కార్యదర్శి నరేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గాడి పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో 2 వ వార్డులో ఘనంగా ముగ్గుల పోటీలు



**గజ్వేల్ జనవరి 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాత 13 వ వార్డ్ ఇప్పటి 2 వ వార్డ్ ఎయిర్టెల్ టవర్ వీధిలో మంగళవారం బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో 2వ వార్డులో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు రంగురంగుల ముగ్గులతో వార్డును కళాత్మకంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ.. తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతి సంస్కృతిని కాపాడుకోవడంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. ఇలాంటి పోటీలు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేయడం జరుగుతుందని, మున్సిపల్ లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు అనంతరం, ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన ప్రథమ ,ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే, పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు దేవదాస్, సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడు అనూప్,బీజేపీనాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీబీఎస్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడిగా బిలావత్ సమ్మయ్య ఎన్నిక



**మంచిర్యాల, జనవరి 13 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం కార్మిక విభాగం అధ్యక్షుడిగా జైపూర్, ఎస్టీపీసీ లలో పనిచేస్తున్న బిలావత్ సమ్మయ్య మంగళవారం ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగం మోతె నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజలింగం మోతె మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నూతన అధ్యక్షుడికి సూచించారు. కార్మికుల ఐక్యతతోనే సంఘం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు గుడిసెల రాజారాం, నేరెళ్ల శంకర్, సిర్ర దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలోనీ వృద్ధులకు బియ్యం,పండ్లు పంపిణీ చేసిన



**–ఒగ్గుదామోదర్ యువసేన సభ్యులు...**

**బెజ్జంకి, జనవరి 13( మన వార్త ప్రతినిధి )**బెజ్జంకి మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ జన్మదిన వేడుకలు యువసేన సభ్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ అనంతసాగర్ గ్రామాలలోని వృద్ధాశ్రమాలలోనీ వృద్దులకు దుప్పట్లు,పండ్లు బ్లాంకెట్స్ 50 కిలోల బియ్యం పంపిణి చేశారు. అనంతరం యువసేన సభ్యులు మాట్లాడుతూ ఒగ్గు దామోదర్ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు దామోదర్ యువసేన సభ్యులు మచ్చ కుమార్, వేలుపుల శ్రీకాంత్, కర్రావుల సందీప్ కుమార్, చుక్క హరీశ్,దేవరాజు, సమీకృత్ ,మహేందర్ ,అంజి, దినేష్, శ్రావణ్ ,నరేష్ ,పంపిణీ చేయడం జరిగింది

# కొత్తపల్లి లో ముగ్గుల పోటీలు..



**జమ్మికుంట, జనవరి 13( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో సాయినాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పాల్గొని విజేయతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లిలో 25 సంవత్సరాల నుండి సాయినాథ్ యూత్ అసోసియేషన్ వారు అనేకమైన స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు వీరికి వెన్నంటి ఉంటారు. ఇలాంటి యూత్ అసోసియేషన్ వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎలగందుల స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, మాజీ వార్డు సభ్యులు బలబత్తుల శ్రీకాంత్, సాయినాథ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కందారపు రాజేష్, ఉడుత వెంకటేష్, యూత్ సభ్యులు బోరల గోపి, ఆకుల సురేష్, తుమ్మ రాజేష్ ,సురోజ్ శ్రీనాథ్, వేముల వెంకటేష్, గుత్తికొండ శ్రీధర్,గుండా జగదీష్, నూకాల సునీల్, పృథ్వి, అజయ్, భరత్, అనిల్, రంజిత్ ,ఓజ్జపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమం




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జనవరి 13 మన వార్త :** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్‌రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సురక్షిత రహదారుల నిర్మాణం కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఈ ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. 'అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలలు, రద్దీ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకువస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపితేనే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని వారు పేర్కొన్నారు. ఇదే క్రమంలో అల్వాల్ పరిధిలో ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శంకరయ్య, అల్వాల్ సీఐ ప్రశాంత్ కుమార్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బ్రిడ్జి సమస్య పరిష్కారిస్తేనే డబుల్ లైన్ కు భూములు....



**చిన్నశంకరంపేట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి )** చిన్నశంకరంపేట మండలంలోని మిర్జాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే బ్రిడ్జి సమస్య పరిష్కారిస్తేనే తమ భూములను డబుల్ లైన్ ఏర్పాటుకు ఇస్తామని గ్రామస్తులు తేల్చి చెప్పారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలంలోని మిర్జాపల్లి రైల్వే డబుల్ లైన్ కోసం భూసేకరణ అధికారులు, చిన్నశంకరంపేట రెవెన్యూ అధికారులు సర్వే చేసేందుకు వచ్చారు. దీంతో రైతులు తాము బ్రిడ్జిలో చెరువు బ్యాక్ వాటర్ చేరడంతో సమస్యలు పడుతున్నామని, తమకు ప్రత్యమ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. రైల్వే బ్రిడ్జి మరో చోటకు మార్చడం లేదా ప్రత్యమ్నాయ దారిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పోతరాజు రమణ, మాజీ ఉప సర్పంచ్ మనోజ్ కుమార్, గ్రామ నాయకులు గంగాధర్ గౌడ్, యాదగిరి తమ సమస్యలు అధికారులకు వివరించారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు...




**– కేశవపట్నం ఎస్ఐ: శేఖర్ రెడ్డి....**

**శంకరపట్నం:జనవరి13(మనవార్త ప్రతినిధి)** మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ముగ్గురు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుపడగా మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. పండుగ సెలవుల సమయంలో కొందరు మైనర్లు తల్లిదండ్రులకు తెలియకుండా వాహనాలు తీసుకొని బయటికి వెళ్లి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు తల్లిదండ్రులపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కౌకూర్ మల్లికార్జున నగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ పనుల పరిశీలన



**–మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగవంతం...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జనవరి 13 మన వార్త :**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో కౌకూర్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ పైప్‌లైన్ పనులను నేడు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు డీజీఎం రాజు మరియు యాప్రాల్ సెక్షన్ మేనేజర్ మల్లికార్జున్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల దిశ, రోడ్డు డైవర్షన్‌ల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుడిమెల్ల మల్లికార్జున్ అధికారులకు వివరంగా తెలియజేసి, వారితో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ పరిశీలనలో లోపాలను గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి, సంబంధిత కాంట్రాక్టర్‌కు లోపాలను సరిదిద్దుతూ పనుల నాణ్యతను మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కౌకూర్ ప్రాంతంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు మైనంపల్లి హనుమంత్ రావు సహకారంతో వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ఈ అవుట్‌ఫ్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ పైప్‌లైన్ ద్వారా కొత్తగా అభివృద్ధి చెందుతున్న ఐదు కాలనీలకు శాశ్వత పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, శ్రీను, శ్రీకాంత్, కాంట్రాక్టర్ రాజు గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలా ఏర్పాటు



**–సంక్రాంతి పండుగ సందర్భంగా విధులన్ని వెలుగులు...**

**–చంద్రుపట్ల గ్రామపంచాయతి సర్పంచ్ అనుముల సంధ్యారాణి...**

**వాజేడు జనవరి 13 మనవార్త** మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతిలో గత కొంత కాలంగా విధిదీపాలు వెలగక పోవడంతో ప్రజలు తీవ్ర విబ్బందులకు గురైయ్యారు. స్థానిక ఎన్నికలలో గెలుపొందడంతో అనుముల సంధ్యారాణి సర్పంచ్ గా గెలవడంతో సంక్రాంతి పండుగ సందర్భంగా విధిలైట్లు స్తంబాలకు ఏర్పాటు చేయడంతో చిమ్మ చీకట్లతో గత కొంతకాలంగా ఉన్న విధులు వెలుతురును సంతరించుకున్నాయి. తమ ఇబ్బందినీ తీర్చిన సంధ్యారాణి నవీన్ ను గ్రామస్తులు అభినందించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తున్న అనుముల సంధ్యారాణి నవీన్ ను పలువురు ఆదర్శంగా నిలిచారాని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 13 (మన వార్త ప్రతినిధి):**ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ లతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు, పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేసేందుకు పంట సాగుకు అవసరమైన వ్యవసాయ అధునాతన పరికరాలను అర్హులైన రైతులకు అందించి పంట దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం ఎస్ఎంఎఎం 2025-26 లో భాగంగా అర్హులైన రైతులకు యాంత్రికరణ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతులు అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా లబ్ధి పొందేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో వేల మంది చనిపోవడం బాధాకరం




**–సర్కిల్ ఇన్స్పెకర్ శివలింగం...**

**జహీరాబాద్, జనవరి 13 (మన వార్త):** రోడ్డు భద్రత నియమాలు పాటించక, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన సంవత్సర కాలంలో 7 నుండి 8 వేలమంది అన్యాయంగా ప్రాణాలు కోల్పోతున్నారని జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం విచారం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమ ఆవరణలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపే ముందు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సిట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. రోడ్డు నియమావళిలు మీ జీవితాలకు రక్షణగా ఉంటాయని అన్నారు. జీవితం చాలా విలువైనదని, అలాంటి జీవితాలను నిర్లక్ష్యంగా వాహనాలను నడిపే సందర్భంలో కోల్పోవడం బాధాకరం అన్నారు. రోడ్డు ప్రమాదాలను సందర్శించినప్పుడు చాలావరకు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలనే ప్రాణాలు పోయినట్లు గుర్తించామని అన్నారు. పాదాచారులు కూడా రోడ్డు దాటుతున్నప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన మీ ప్రాణాలు గాలిలో కలిసి పోతాయని, మీ కుటుంబం రోడ్డుపాలు అవుతుందని సీఐ హెచ్చరించారు.

## వీధి దీపాలా ఏర్పాటు సంక్రాంతి పండుగ సందర్భంగా విధులన్ని వెలుగులు...



**–చంద్రుపట్ల గ్రామపంచాయతి సర్పంచ్ అనుముల సంధ్యారాణి...**

**వాజేడు జనవరి 13 మనవార్త** మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతిలో గత కొంత కాలంగా విధిదీపాలు వెలగక పోవడంతో ప్రజలు తీవ్ర విబ్బందులకు గురైయ్యారు. స్థానిక ఎన్నికలలో గెలుపొందడంతో అనుముల సంధ్యారాణి సర్పంచ్ గా గెలవడంతో సంక్రాంతి పండుగ సందర్భంగా విధిలైట్లు స్తంబాలకు ఏర్పాటు చేయడంతో చిమ్మ చీకట్లతో గత కొంతకాలంగా ఉన్న విధులు వెలుతురును సంతరించుకున్నాయి. తమ ఇబ్బందినీ తీర్చిన సంధ్యారాణి నవీన్ ను గ్రామస్తులు అభినందించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తున్న అనుముల సంధ్యారాణి నవీన్ ను పలువురు ఆదర్శంగా నిలిచారాని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.


# క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కొంగల



**–ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య...**

**వాజేడు జనవరి 13 మనవార్త** మండలంలోని గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం రోజున ముగిసింది. బహుమతి ప్రెజెంటేషన్ కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య వచ్చారు. ఫైనల్ మ్యాచ్ చర్ల,కొంగాల మధ్య జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన చర్ల జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 102 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్కు దిగిన కొంగల జట్టు ఇంకా 15 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించి సిరీస్ ని కైవశం చేసుకుంది. విజేత కొంగలకు 50వేల 116 లు ,రన్నర్ చర్లకు 30 వేల 116 ,మూడవ బహుమతి జగన్నాధపురం సంపత్ 11 జట్టుకు 10,116 తో పాటు క ప్పులను అందజేశారు. ఫైనల్ అద్భుతంగా ఆడి 36 పరుగులు చేసిన తోట నాగేష్ కు మ్యాన్ ఆ ఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్. ఈ యొక్క ఫైనల్ కార్యక్రమానికి వాజేడు ఎస్సై జె .సతీష్ , ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విక్రాంత్, కొంగల సర్పంచ్, యాలం కళ్యాణి, దూల పురం సర్పంచ్, విజయలక్ష్మి, గుమ్మడిదొడ్డి సర్పంచ్, బోధ బోయిన, భరత్, చెన్నం. ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



**ఎల్కతుర్తి జనవరి 13 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్,తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చాలా రామారావు,రవీందర్ తో పాటు జిల్లా నాయకులు సురావు బాబురావు, లోనే సతీష్, వంకే రాజు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని, రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వానికి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు.

## ప్రథమ చికిత్స అందించే విధానం గురించి అవగాహన కార్యక్రమం



**సిద్దిపేట జిల్లా, జనవరి 13, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారులు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఆటో టాక్సీ డ్రైవర్స్ కి సురక్షితంగా వాహనం నడపడం ఏదైనా ప్రమాదం జరిగిన సందర్భంలో ప్రథమ చికిత్స అందించే విధానం అందించు విధానం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన టూటౌన్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ ప్రయాణమే కాదు ప్రమాదం లేకుండా ఇంటికి చేరడం ముఖ్యం, ఎర్రివే ఏ లైవ్, అని పేర్కొనడం జరిగింది. దీంతోపాటు మైనర్స్ కి వాహనాలు ఇస్తే చట్ట ప్రకారం తల్లిదండ్రులకి జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని , అవగాహన రాహిత్యంతో రోడ్డుపై వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు తోటి ప్రాణాలను కూడా అపాయం చేకూర్చిన వారవుతారని పేర్కొన్నారు. సిద్దిపేట మోటార్స్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని , సరుకు రవాణా వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకోకూడదని విధిగా వాహనానికి సంబంధించిన పర్మిట్, ఫిట్నెస్ , ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ లాంటి ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు, రోడ్డుపై ఆటో డ్రైవర్లు తమ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తమ వంతు బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించాలని సూచించారు . అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి వాహనానికి రిఫ్లెక్టివ్ రేడియం అతికించుకోవాలని తద్వారా రాత్రి సమయంలో జరిగే ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చని సూచిస్తూ, కార్యక్రమానికి హాజరైన ఆటో ,టాక్సీ గూడ్స్ వాహన డ్రైవర్స్ తో రహదారి భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, సిద్దిపేట టూ టౌన్ సిఐ ఉపేందర్ సిద్దిపేట రవాణా శాఖ పాలన అధికారి షేక్ నజీర్ గారు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీకాంత్ , ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్ రవీందర్, విక్టోరియా ,హెూమ్ గార్డ్ లు వెంకట్, అష్రఫ్ రామేశ్వర్ లు పాల్గొన్నారు.

## తల్లితండ్రులను కాల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెంకటాపురం జనవరి 13 మనవార్త** ముకునూరిపాలెం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లాలో గత కొన్ని రోజుల క్రితం చనిపోయిన సోయం కామయ్య,సతీమణి సమ్మక్క కుటుంబ సభ్యులకు మంగళవారం రోజున ఆర్థిక సహాయం చేశారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద 3000 రూపాయలు,25 కేజీల రైస్ బ్యాగ్ అందజేసి,నీరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,పోడెం సురేష్,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## కావాలనే పంటకు నిప్పు పెట్టారు....



**జహీరాబాద్, జనవరి 13 (మన వార్త):** తన కంది పంటకు కావాలని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని, ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని తనను ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతు వేడుకున్నాడు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల పిచర్యాగడి గ్రామంలో రైతు తుమ్మల పల్లి గోపాల్‌కు చెందిన పంట పొలానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని బాధిత రైతు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో చేతికి వచ్చిన పంటతో పాటు సాగు నీటి పరికరాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. పంట కోతకు సిద్ధంగా ఉన్న తరుణంలో, మంగళ వారం మధ్యానం గుర్తు తెలియని దుండగులు కావాలనే పంటకు నిప్పు పెట్టారన్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో కంది పంట మొత్తం కాలి బూడిదయ్యిందని, డ్రిప్ ఇరిగేషన్ పైపులు, మొత్తం పైప్‌లైన్ కాలిపోయాయనీ, మంటల వేడికి మోటార్ పైపు కాలిపోవడంతో పాటు మోటార్ బావిలో పడిపోయిందన్నాడు. సుమారు 2 లక్షల రూపాయల పంట నష్టం వాటిల్లిందని, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను ఈ ఘటన కోలుకోలేని దెబ్బ తీసిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కబడ్డీ' విజేత ' కిష్టంపేట టీం



**చందుర్తి, జనవరి 13,మన వార్త.** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో మండల పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు మంగళవారం జరిగాయి. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ పోరులో కిష్టంపేట టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా కిష్టంపేట ఉపసర్పంచ్ అంబిరీ మంజుల -మహేష్ మాట్లాడుతూ, చందుర్తి మండలానికి చెందిన 12 గ్రామాలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో కిష్టంపేట జట్టు మొదటి బహుమతి(3,000)రెండవ బహుమతి దేవుని తండా (2,000) మూడవ బహుమతి జోగాపూర్ (1000) జట్లు కైవసం చేసుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో కిష్టంపేట సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు, ఉపసర్పంచ్ అంబిరీ మంజుల -మహేష్, వార్డు మెంబర్లు,గోపి గౌడ్, ఊగిలే తిరుపతి, రాములు, శ్రీనివాస్, తిరుపతి,ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు రాజు ఉపాధ్యక్షులు అంబిరి శేఖర్ పాల్గొన్నారు

## యూడీఐడీ బ్లాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**రాజన్న సిరిసిల్ల, జనవరి - 13 (మన వార్త)** యూడీఐడీ బ్లాక్ (విభాగం) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో యూడీఐడీ కేంద్రం కోసం బ్లాక్ (విభాగం), ప్రత్యేక టాయిలెట్ నిర్మాణ పనులు, ఫర్నిచర్, ఇతర పనులను మంగళవారం పరిశీలించారు. యూడీఐడీ బ్లాక్ (విభాగం) ప్రవేశ ద్వారం వద్ద నేమ్ బోర్డు రాయించాలని, గోడలపై రంగులు వేయించాలని, ఆవరణ అంతా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. పరిశీలనలో డీఆర్డీఓ గీత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్, సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ కాశీనాథ్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీఈ వాణి, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన వద్దిరాజు రవిచంద్ర, రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు




**భద్రాద్రి కొత్తగూడెం( జిల్లా జనవరి 13)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచకు చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ కు చెందిన కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్ ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ వల్ల కాలుష్యం పెరుగుతుందని మరియు విద్యుత్ తయారీకి ప్రభుత్వంపై భారం పడుతుందని ప్రతి ఇంటిపై సోలార్ అమర్చుకుంటే ఎవరింటికి సరిపడా వారు విద్యుత్ ఉత్పత్తి చేసుకొని ఉచితంగా విద్యుత్ పొందవచ్చని మరియు కాలుష్యం తగ్గుతుందని, గృహ అవసరాలకు సోలార్ ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని అంతేకాకుండా బ్యాంకు వారు రుణ సదుపాయం కల్పిస్తున్నారని కాంపెల్లి కనకేష్ పటేల్ కు చెందిన కాంపెల్లి సోలార్ ఎనర్జీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోలార్ ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో సోలార్ ఏర్పాటు చేయుటకు లైసెన్సు తీసుకున్నటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ కు అభినందనలు తెలియజేస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన కంపెనీలకు చెందిన సోలార్ ను మాత్రమే అమర్చి వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి మంచి సర్వీసును అందించాలని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దిండిగల రాజేందర్, కాపు సీతాలక్ష్మి, మల్లెల రవిచంద్ర, కొట్టి వెంకటేశ్వర్లు, వేల్పుల దామోదర్, లకావత్ గిరిబాబు, మంతపురి రాజు గౌడ్, కోడి అమరేందర్, గోపిరెడ్డి, కాపు కృష్ణ, కాలేరు సింధు తపస్వి, బాదావత్ శాంతి, లావుడ్య సత్యనారాయణ, గోవాడ గుణ చరిత్, తోటలోహిత్ సాయి, నవతన్, బట్టు జవహర్, ఇర్ఫాన్, కాలేరు అఖిల్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం..




**కరీంనగర్ జనవరి 13 (మన వార్త)** కరీంనగర్ కాంగ్రెస్ నాయకులమంతా సమిష్టిగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని శపథం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్పష్టం చేశానని తెలిపారు. అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై మొట్టమొదటిసారిగా మంగళవారం కరీంనగర్ వచ్చిన వెలిచాల రాజేందర్ రావు డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యులు అంజన్ కుమార్ ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్ కోడూరు సత్యనారాయణ గౌడ్ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా సమిష్టిగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. మా మధ్య ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. రాజేందర్ రావ్ తో కలిసి కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పటిష్టతకు అందరం కలిసిమెలిసి పని చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ బీసీ మైనార్టీ సెల్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాజన్నను చూసేందుకు ప్రజలు ఇళ్లపైకెక్కి, దుకాణాల ముందుకు వచ్చి, రహదారుల పక్కన నిలబడి అభివాదం చేశారు. పూలవర్షం, నినాదాలతో కరీంనగర్ నగరం మార్మోగిపోయింది. కరీంనగర్ చరిత్రలోనే ఇంత భారీ, ఇంత ఆత్మీయ, ఇంత సంస్కృతిక సంపన్న స్వాగతం ఇప్పటివరకు చూడలేదని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వ్యాఖ్యానించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలి



**వీర్నపల్లి, జనవరి – 13 (మన వార్త)** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని, పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో లెంకల దివ్య, మహమ్మద్ నూర్జహా, మహమ్మద్ రేష్మా, ఎర్రగడ్డ తండాలో మాలోత్ విజయ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా? అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. స్లాబ్ దశలో ఉన్న ఇండ్లు అన్ని ఈ నెల ఆఖరులోగా పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంలో అవసరమైన సామాగ్రి అందించాలని హౌసింగ్, మండల పరిషత్ అధికారులకు సూచించారు. మొత్తం 226 ఇండ్లు మంజూరు చేయగా, 170 ఇండ్లకు ముగ్గు పోశారు. 132 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ లో, 70 ఇండ్లు గోడల లెవెల్ లో, 49 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక ప్రణాళిక ప్రకారం బేస్ మెంట్ లెవెల్ లో ఉన్న ఇండ్లు, గోడల లెవెల్ కు, గోడల లెవెల్ లో ఉన్న ఇండ్లు స్లాబ్ లెవెల్ కు.. స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్లు పూర్తి చేసేలా పనులు చేయించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పూర్తి అయిన ఇండ్ల వివరాలను ఆన్లైన్ చేయించాలని, ఇండ్ల నిర్మాణాలను హౌసింగ్, మండల పరిషత్ అధికారులు నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. సెగ్రిగేషన్ చేయాలి గ్రామంలో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి సెగ్రిగేషన్ చేయాలని ఎర్రగడ్డ తండా సర్పంచ్ నీలాభాయ్ కి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తడి, పొడి చెత్త వేరు చేసి, పొడి చెత్తను విక్రయించాలని పేర్కొన్నారు. చెత్తను తగల బెట్టకుండా చూడాలని సూచించారు. పరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, డీఈ ముజఫర్, తహసీల్దార్ ముక్తార్ పాషా, ఎంపీడీఓ శ్రీ లేఖ, హౌసింగ్ ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్ లపై దృష్టి సారించాలి



**రాజన్న సిరిసిల్ల, జనవరి - 13 (మన వార్త)** గర్భిణీలకు ఏఎన్సీ చెకప్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ.ఎన్.సీ నమోదు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, ల్యాబ్, ఫార్మసీ, తదితర వాటిని పరిశీలించారు. మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది క్షేత స్థాయిలో గర్భిణీ స్త్రీల ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

## నాగయ్యపల్లెలో 'దుబ్బ రాజన్న' జాతర ఉత్సవాలకు సర్వం సిద్ధం




**వేములవాడ జనవరి 13 (మన వార్త)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లె గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బ రాజన్న స్వామి వారి మాఘ అమావాస్య జాతర మహోత్సవాలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న ఈ జాతర గోడ పత్రికను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సాంప్రదాయ జాతరలు మన సంస్కృతికి, ఆచారాలకు అద్దం పడతాయని పేర్కొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జాతర జరుపుకోవాలని ఆయన కోరారు. బందోబస్తు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ భద్రతా చర్యలు చేపడతామని, ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ?రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నారు. గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించనుండగా, గ్రామ దేవతకు ప్రత్యేక నైవేద్యాల సమర్పణ ఉంటుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 'చీకటిలో' భయాన్ని పరిచయం చేస్తున్న శోభిత..!




**హైదరాబాద్** శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'చీకటిలో' ప్రేక్షకుల్లో ఆసక్తిని భారీగా పెంచుతోంది. తాజాగా విడుదలైన ప్రచార వీడియో సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అవుతోంది. అక్కినేని నాగచైతన్యతో వివాహం తర్వాత శోభిత నుంచి వస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ సినిమాపై ప్రత్యేకమైన అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో శోభిత 'సంధ్య' అనే విచారణాత్మక పాత్రికేయురాలిగా కనిపించనుంది. నగరంలో వరుసగా జరుగుతున్న హత్యలు, ముఖ్యంగా తనకు అత్యంత సన్నిహితులైన వారి మరణాల వెనుక దాగి ఉన్న రహస్యాన్ని ఛేదించేందుకు ఆమె చేసే ప్రయత్నాలే కథకు ప్రధాన బలం. 'చీకటిలో' అనే పేరుతో ఆమె నిర్వహించే నిజ సంఘటనల ఆధారిత ఆడియో కార్యక్రమం ద్వారా ఒక వరుస హంతకుడి వెనుక ఉన్న భయానక నిజాలు క్రమంగా బయటపడతాయి. ప్రచార వీడియోలో మిస్టరీ, భయం, ఉత్కంఠను సమపాళ్లలో మేళవిస్తూ కథను ఆసక్తికరంగా చూపించారు. శోభిత నటన, నేపథ్య సంగీతం, దృశ్యాల రూపకల్పన ప్రేక్షకులను కథలోకి లాగుతున్నాయి. ఈ చిత్రం తెరపై కాకుండా నేరుగా డిజిటల్ వేదిక ద్వారా జనవరి 23న విడుదల కానుంది. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై డి సురేష్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించారు. సస్పెన్స్ కథల్ని ఇష్టపడే ప్రేక్షకులకు 'చీకటిలో' ఒక ప్రత్యేక అనుభూతిని అందించనుందనే అంచనాలు బలంగా ఉన్నాయి.

## ఫ్యామిలీ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించిన మెగాస్టార్ మాయాజాలం...




**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి పేరు తెరపై కనిపించగానే థియేటర్లు పండుగ కళతో నిండిపోతాయని మరోసారి నిరూపించింది చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'. సోమవారం ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలైన ఈ సినిమా మొదటి ఆట నుంచే ప్రేక్షకులను భారీగా ఆకర్షించింది. చాలా కాలం తర్వాత చిరంజీవి నటించిన సంపూర్ణ కుటుంబ వినోద చిత్రం కావడంతో అన్ని వయసుల ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కట్టారు. దర్శకుడు అనిల్ రావిపూడి తన ప్రత్యేక శైలిలో వినోదం, భావోద్వేగం, సందేశాన్ని సమతుల్యంగా మేళవించి కథను నడిపించారు. చిరంజీవి నుంచి అభిమానులు ఆశించే నృత్యాలు, చురుకైన సంభాషణలు, తెరపై ప్రభావం అన్నీ ఈ చిత్రంలో పుష్కలంగా కనిపించడంతో మెగా అభిమానులు సంబరాలు చేసుకున్నారు. విడుదలైన తొలి రోజే ఈ చిత్రం వసూళ్ల పరంగా సంచలనం సృష్టించింది. ప్రీమియర్లు, మొదటి రోజు కలిపి ప్రపంచవ్యాప్తంగా 84 కోట్లకు పైగా మొత్తం వసూళ్లు సాధించినట్లు నిర్మాతలు వెల్లడించారు. ఇది చిరంజీవి సినీ ప్రయాణంలోనే అత్యధిక ప్రారంభ వసూళ్లుగా నిలవడం విశేషం. ఈ ఘనతను తెలియజేస్తూ విడుదల చేసిన ప్రత్యేక ప్రచార చిత్రం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార కీలక పాత్రలో ఆకట్టుకోగా, విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్రలో కనిపించడం సినిమాకు మరింత బలం చేకూర్చింది. ఇతర నటీనటులు తమ తమ పాత్రల్లో పూర్తి న్యాయం చేశారు. భీమ్స్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం థియేటర్లలో మంచి స్పందనను పొందుతున్నాయి. వ్యాపార వర్గాల అంచనాల ప్రకారం చిరంజీవి స్టార్ ఇమేజ్, అనిల్ రావిపూడి వినోద శైలి, పండుగ కాలం కలిసి రావడంతో సినిమా వసూళ్లు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అనేక కేంద్రాల్లో హౌస్ ఫుల్ ప్రదర్శనలతో థియేటర్లు కళకళలాడుతున్నాయి. మొత్తంగా 'మన శంకర వర ప్రసాద్ గారు' చిరంజీవి అభిమానులతో పాటు కుటుంబ సమేతంగా సినిమా చూడాలనుకునే ప్రేక్షకులకు సంపూర్ణ వినోదాన్ని అందిస్తూ సంక్రాంతి పోటీలో దూసుకుపోతోంది.

## ప్రపంచకప్‌కు నెదర్లాండ్స్ సైన్యం రెడీ బ్యాటింగ్ భారం వీళ్లదే..!



**ముంబై** భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్‌కు నెదర్లాండ్స్ జట్టు తన స్క్వాడ్‌ను ప్రకటించింది. గత సీజన్‌లో జట్టును విజయపథంలో నడిపించిన స్కాట్ ఎడ్వర్డ్స్‌నే కెప్టెన్‌గా కొనసాగిస్తూ పదిహేను మంది సభ్యులతో కూడిన బృందాన్ని ఎంపిక చేసినట్లు నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. అనుభవం, యువత కలయికతో మెగా టోర్నీకి సిద్ధంగా ఉన్నామని సెలెక్టర్లు ధీమా వ్యక్తం చేశారు. జట్టు బ్యాటింగ్ బాధ్యత ప్రధానంగా రోలొఫ్ వాన్‌డర్ మెర్వే, బస్ డి లీడే, మేఖైల్ లెవిట్, జాచ్ లయన్ కాచెట్, ముప్పై నాలుగు ఏళ్ల ఆల్‌రౌండర్ కొలిన్ అకెర్మన్‌లపై ఉంటుందని హెడ్‌కోచ్ రియాన్ కుక్ తెలిపారు. గతంలో ప్రపంచకప్‌లు ఆడిన అనుభవం తమకు ఉందని, భారత్, శ్రీలంకలో ఇటీవల మ్యాచ్‌లు ఆడిన పరిజ్ఞానం ఈసారి చాలా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రూప్ దశలోని జట్లన్నింటితో ఇటీవల తలపడిన అనుభవం జట్టుకు అదనపు బలమని కుక్ విశ్లేషించారు. గత కొన్ని నెలలుగా జట్టు సన్నాహకాలు అద్భుతంగా సాగుతున్నాయని, ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అంతా గెలుపే లక్ష్యంగా కష్టపడుతున్నారని ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞులతో పాటు ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లకు కూడా స్క్వాడ్‌లో చోటు కల్పించామని, లీగ్ దశలో దూకుడైన ఆటతో ముందుకు సాగుతామన్న నమ్మకం వ్యక్తం చేశారు. నెదర్లాండ్స్ స్క్వాడ్‌లో స్కాట్ ఎడ్వర్డ్స్, కొలిన్ అకెర్మన్, నోహ్ క్రొఎస్, బస్ డి లీడే, ఫ్రెడ్ క్లాసెన్, కైలీ క్లెయిన్, మేఖైల్ లెవిట్, జాచ్ లయన్ కాచెట్, మ్యాక్స్ డోడ్, లోగన్ వాన్ బీక్, టిమ్ వాన్ డెర్ గుట్కెన్, రోలొఫ్ వాన్‌డర్ మెర్వే, పాల్ వాన్ ముకెర్న్, సాఖిబ్ జుల్ఫికర్ ఉన్నారు. యూరోపియన్ క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శనతో నెదర్లాండ్స్ ఈ మెగా టోర్నీకి అర్హత సాధించింది. గ్రూప్ ఏలో ఉన్న డచ్ జట్టు లీగ్ దశలో భారత్, నమీబియా, యూఎస్‌ఏ, పాకిస్థాన్‌లతో తలపడనుంది. ఫిబ్రవరి 7న కొలంబోలో పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్ ఆడుతూ ఎడ్వర్డ్స్ సేన తమ ప్రపంచకప్ ప్రయాణాన్ని ప్రారంభించనుంది.

## రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కొత్త బలం



**ముంబై** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉమెన్స్ జట్టు తన స్క్వాడ్‌ను మరింత బలపరుచుకుంది. ప్రతిభావంతమైన బ్యాటర్ గౌతమి నాయక్‌ను జట్టులోకి తీసుకోవడం ద్వారా కీలక లోటును పూడ్చుకున్నట్లు క్రీడా వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్థిరమైన బ్యాటింగ్, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా ఆడగల సామర్థ్యం గల ఆటగాడిగా గౌతమి ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల జరిగిన మహిళల మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో గౌతమి నాయక్ నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఆ టోర్నీలో మొత్తం 173 పరుగులు సాధించి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా ఒత్తిడిలోనూ బాధ్యతాయుతంగా ఆడడం ఆమె బలంగా మారింది. ఈ ప్రదర్శనతో సెలెక్టర్లు, ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించింది. నవంబర్‌లో జరిగిన ప్లేయర్ వేలంలో బెంగళూరు ఫ్రాంచైజీ గౌతమి నాయక్‌ను 10 లక్షలకు సొంతం చేసుకుంది. సీనియర్ మహిళల టీ20 టోర్నీలో కూడా దేశ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అనుభవం ఆమెకు ఉంది. ఈ అనుభవం రాబోయే డబ్ల్యూపీఎల్ సీజన్‌లో ఆర్‌సీబీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. గౌతమి చేరికతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉమెన్స్ జట్టు బ్యాటింగ్ లైన్‌అప్ మరింత లోతుగా, బలంగా మారిందని విశ్లేషకులు అంటున్నారు. మధ్య వరుసలో స్థిరత్వం తీసుకురావడంతో పాటు అవసరమైనప్పుడు వేగంగా పరుగులు చేయగల ఆటగాడిగా ఆమె కీలక పాత్ర పోషించే అవకాశముంది. కొత్త సీజన్‌లో ఆర్‌సీబీ విజయాల్లో గౌతమి నాయక్ కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకం అభిమానుల్లో పెరుగుతోంది.

## ఫుట్‌బాల్ వదిలేసి క్రికెట్ వైపు..

### ఆర్సీబీ పేసర్‌తో అభిమానుల క్రేజ్..!



హైదరాబాద్: మహిళల ప్రీమియర్ లీగ్‌లో మాజీ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తోంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణిస్తూ ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టుతోంది. ఈ విజయాల వెనుక కీలకంగా మారుతున్న పేరు ఇంగ్లండ్‌కు చెందిన పొడగరి పేసర్ లారెన్ బెల్. పవర్ ప్లేలోనే వికెట్లు తీస్తూ శుభారంభాలు ఇస్తున్న ఆమె ప్రదర్శనతో పాటు ఆకర్షణీయమైన వ్యక్తిత్వంతో అభిమానుల మనసు దోచుకుంటోంది.




Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ జనవరి 13 (మన వార్త)**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలపై ఉప ముఖ్యమంత్రితో విప్ చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో 33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విప్ కోరారు. అలాగే కథలాపూర్ మండల కేంద్రంలో 220 కేవీ నూతన సబ్‌స్టేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇటీవల రుద్రంగి మండల కేంద్రంలో నూతన 133 కేవీ సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో ఇప్పటివరకు మంజూరు చేసిన అన్ని సబ్‌స్టేషన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని విప్ ఉప ముఖ్యమంత్రికి తెలియజేశారు.

## అంతర్జాతీయ స్కేటింగ్‌కు ఎంపికైన చెంగిచెర్ల బాల స్కేటర్లు

**-వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కొత్త రవిగౌడ్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 13, మనవార్త.** నేపాల్‌లో ఈ నెల 18 నుంచి 24 వరకు జరగనున్న అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన చెంగిచెర్ల క్రాంతి కాలనీకి చెందిన బాల స్కేటర్లు ఇప్పకాయల విశ్వంక్ తేజ్, ఇప్పకాయల ఇషాన్ తేజ్‌లకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త రవిగౌడ్ పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇప్పకాయల రాములు -- సంధ్య దంపతుల కుమారులైన విశ్వంక్ తేజ్ ఐదో తరగతి, ఇషాన్ తేజ్ ఏడో తరగతి చదువుతున్నారు. కోచ్ సయ్యద్ ముక్తార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ఈ ఇద్దరు చిన్నారులు తెలంగాణ స్కేటింగ్ రంగంలో చిచ్చర పిడుగులుగా గుర్తింపు పొందుతున్నారు. ఇప్పటికే వీరు మూడు జాతీయ పతకాలతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అనేక పతకాలను సాధించారు. అరవై మూడో నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, రైస్ హాకీ స్కేటింగ్ ఫెడరేషన్, తెలంగాణ రోలర్ హాకీ స్కేటింగ్ లీగ్, ఆంధ్ర--మహారాష్ట్ర రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్, నేషనల్ రోలర్ హాకీ సిరీస్ వంటి ప్రతిష్టాత్మక పోటీల్లో పాల్గొని ప్రతి ఈవెంట్‌లో పతకాలు సాధించిన ఘనత వీరిది. అంతర్జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా కొత్త రవిగౌడ్ ఈ బాల స్కేటర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నేపాల్ వేదికగా జరిగే ఈ పోటీల్లో భారత్‌తో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్ దేశాల జట్లు పాల్గొననున్నాయి. ప్రపంచ స్థాయి మెడల్ సాధించి దేశానికి, తెలంగాణకు, చెంగిచెర్లకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్ నాయక్, ఈదుల రాజు గౌడ్ మరికంటి అశోక్ రెడ్డి ఫైన్ లిఫ్ట్, డాన్ యుగేందర్, గోల్డ్ రాజు, బుల్లెట్ రమేష్, నారాయణ రావు, దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొని బాల స్కేటర్లను అభినందించారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం సహకారం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో విశ్వ విజేతలుగా నిలుస్తారని బాలల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సాధించిన జాతీయ పతకాలే వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయం భవిష్యత్ తరాల యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.



## సిరిసెడు లో సీసీ కెమెరాలు ఏర్పాటు..



**ఇల్లందకుంట, జనవరి 13, (మనవార్త ప్రతినిధి):**మండలం సిరిసెడు గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్ ఏసిపి మాదవి మంగళవారం సీసీ కెమెరాలను ప్రారంభించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే దీన్ని ఆదర్శం గా తీసుకొని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పాల్పడిన గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట రూరల్ సీఐ కే. లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్సై ఎం. క్రాంతి కుమార్, గ్రామ సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్ , ఉప సర్పంచ్, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన



**శంకరపట్నం: జనవరి 13 (మనవార్త ప్రతినిధి)** అరైవ్-అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా కేశవపట్నంలో మంగళవారం కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులతో సమావేశం ఏర్పాటు చేసి రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రహదారి భద్రత ఎంత ముఖ్యమో వివరించారు. మోటారు వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డు నియమాలను పాటించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి వల్ల ప్రాణనష్టం జరుగుతున్న విషయాలను అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగాన్ని నియంత్రించుకోవాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. మొబైల్ ఫోన్ వినియోగించకుండా వాహనాలు నడపాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారి బాధ్యత ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులందరితో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే విధంగా వాహనాలు నడపాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు..



**జమ్మికుంట, జనవరి 13( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ 15 వ వార్డు కేశవపురం కీ సంబంధించిన పలువురు కాంగ్రెసు పార్టీలో చేరారు. హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, నాయకులు పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి..

**ఇల్లందకుంట, జనవరి 13, (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రోడ్డు భద్రత మాస ఉత్సవంలో భాగంగా సిరిసెడు గ్రామంలో ఇల్లందకుంట పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ఉపయోగం, ట్రాఫిక్ నియమాలు పాటించడం వంటి భద్రత విషయాలను వివరించారు. మైదానంలో క్రీడల వలన శారీరక దృఢత్వం, మానసికఉల్లాసాన్ని కలిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో హుజురాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట రూరల్ సీఐ కే. లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్సై ఎం. క్రాంతి కుమార్, సిరిసేడు సర్పంచ్, ఉప సర్పంచ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో అభ్యంతరాలుంటే తెలపాలి..



**జమ్మికుంట, జనవరి 13( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల సంఘం అథరిటీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో మంగళ పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ ను జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. నేటి నుండి ఈ నెల 16వ తేదీ వరకు పోలింగ్ స్టేషన్ లు ఫైనల్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ డ్రాఫ్ట్ ఆర్డీవో కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో ప్రచురించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిష్టంపేటగ్రామంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రణవ్..


**వీణవంక,జనవరి 13( మన వార్త ప్రతినిధి):**ఎన్నికల్లో హామీలు ఇవ్వడం వాటిని నేరవేర్చడం ప్రజా ప్రతినిధి బాధ్యత అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం నాడు వీణవంక మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను స్థానిక కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో, పాలకవర్గంతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చి ఇచ్చిన మాట ప్రకారం నెలతిరగక ముందే నిలబెట్టుకున్న పాలకవర్గాన్ని అభినందిస్తున్నానని, ఇదే స్పీడ్ ను రానున్న రోజుల్లో కొనసాగించాలని కోరారు. పని చేసే వ్యక్తులను ప్రోత్సహిస్తాని తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని 2 ఎంపీలు, కేంద్రమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఏకం అయిన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేకపోయారనీ, ఇదే స్పీడ్ ను రానున్న జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగవేయబోతున్నామని కార్యకర్తలందరూ సమష్టిగా పని చేయాలని సూచించారు.

## అడుగడుగునా వెలిచాల రాజేందర్ రావు కు జననీరాజనం..



**కరీంనగర్,జనవరి,13( మన వార్త ప్రతినిధి):**మహిళల మంగళ హారతులు బోనాలు డప్పు చప్పుళ్ళు ఒగ్గడోలు కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోత.. మార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు.. మైనార్టీ సోదరులు.. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు.. ఎస్సీ ఎస్టీ బీసీ వివిధ కుల సంఘాల నాయకులు.. కార్యకర్తలు యువత మహిళలు వేలాదిగా తరలివచ్చి తమ అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగు అడుగునా జనం నీరాజనం పట్టారు. మొట్టమొదట అల్గునూరు చౌరస్తాలో వెలిచాల రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రాజేందర్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాజేందర్ రావు కు జెసిబి ద్వారా గజమాలవేసి సత్కరించారు. ఆ తర్వాత కోతి రాంపూర్ లో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇక్కడ మహాత్మా గాంధీ విగ్రహానికి రాజేందర్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. గజమాల వేసి సన్మానించారు. కమాన్ చౌరస్తాలో బ్రహ్మంగారి ఆలయంలో రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం సిక్కువాడి చౌరస్తాలో రాజేంద్ర రావుకు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద గజమాలతో సత్కరించారు. అనంతరం ర్యాలీగా గీతా భవన్ చౌరస్తా వద్దకు చేరుకున్న రాజేందర్రావుకు కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు స్వాగతం పలికి సత్కరించారు. సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి రాజేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు పెద్ద గజమాల వేసి సన్మానించారు. కరీంనగర్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో వెలిచాల రాజేందర్ రావు (రాజన్న) కు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలకడం విశేషం. అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా వరకు రాజన్న సాగిన భారీ ర్యాలీ జన సంద్రాన్ని తలపించింది. వేలాదిమంది అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటారు. రహదారులు నిండా ప్రజలే నిండిపోయారు. ర్యాలీ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. మహిళలు సంప్రదాయబద్ధంగా మంగళ హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. మహిళలు బోనాలు, డప్పు చప్పుళ్లు, ఒగ్గడోలు కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా సాగిన ఈ స్వాగత కార్యక్రమం ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది. రాజన్నను చూసేందుకు ప్రజలు ఇళ్లపైకెక్కి, దుకాణాల ముందుకు వచ్చి, రహదారుల పక్కన నిలబడి అభివాదం చేశారు. పూలవర్షం, నినాదాలతో కరీంనగర్ నగరం మార్మోగిపోయింది. కరీంనగర్ చరిత్రలోనే ఇంత భారీ, ఇంత ఆత్మీయ, ఇంత సంస్కృతిక సంపన్న స్వాగతం ఇప్పటివరకు చూడలేదని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వ్యాఖ్యానించారు.

## మళ్లీ కుదేలైన మార్కెట్లు 260 పాయింట్లు కరిగిన సెన్సెక్స్



**ముంబై** భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మరోసారి నష్టాల బాట పట్టాయి. ఉదయం ఆశాజనకంగా ప్రారంభమైన మార్కెట్లు క్రమంగా ఒత్తిడికి లోనై ముగింపు సమయానికి నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ రెండు వందల అరవై పాయింట్లకు పైగా కోల్పోగా, నిఫ్టీ యాభై పాయింట్లకు పైగా నష్టపోయింది. ఉదయం అంతర్జాతీయంగా అనుకూల సంకేతాలు, సాంకేతిక కొనుగోళ్లు కలిసి రావడంతో మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ మూడు వందల ఎనభై పాయింట్లకు పైగా పెరిగి ఎనభై నాలుగు వేల రెండు వందల యాభై ఎనిమిది స్థాయికి చేరింది. అదే సమయంలో నిఫ్టీ కూడా వంద తొమ్మిది పాయింట్లు ఎగబాకి ఇరవై ఐదు వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది స్థాయిని తాకింది. అయితే మధ్యాహ్నం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వివిధ షేర్లపై అమ్మకాల ఒత్తిడి, మిశ్రమ సంకేతాలు, సుంకాలపై ఆందోళనలు కలిసి మార్కెట్లను దిగజార్చాయి. ఒక దశలో సెన్సెక్స్ ఏకంగా ఆరు వందల పాయింట్ల వరకు పడిపోయింది. చివరికి సెన్సెక్స్ సుమారు ఎనభై మూడు వేల ఆరు వందల స్థాయిలో ముగిసింది. నిఫ్టీ కూడా నష్టాల్లోనే ముగిసి ఇరవై ఐదు వేల ఏడు వందల స్థాయికి చేరింది. మార్కెట్ పతనంలో లార్సెన్ అండ్ టర్బో, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతి ఎయిర్ టెల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు నష్టాలను చవిచూశాయి. మరోవైపు డాలరుతో పోలిస్తే రూపాయి విలువ తొంభై పాయింట్ రెండు ఒక స్థాయికి బలహీనపడింది. అంతర్జాతీయంగా బంగారం ధరలు కూడా ఊగిసలాటకు లోనవుతూ ఔన్స్‌కు నాలుగు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది డాలర్ల వద్ద ట్రేడయ్యాయి. మొత్తంగా చూస్తే, లాభాలతో మొదలైన మార్కెట్ రోజు చివరికి పెట్టుబడిదారులకు నిరాశనే మిగిల్చింది.